కెరటం న్యూస్
( సామాన్యుడి ఆయుధం )
బుధవారం 13, డిసెంబర్ 2023 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ



# కూనంనేనికి పువ్వాళ్ళ అభినందనలు

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

సీపీఐ నాయకులు కొత్తగూడెం ఎమ్మెల్యే సాంబశివరావుకి అభినందన సభ నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర సీపీఐ కార్యదర్శి కునంనేని సాంబశివ రావు కొత్తగూడెం నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యే భారీ మెజారిటీతో విజయం సాధించిన సందర్భంగా ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున అభినందన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ వారిని ఘంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపినారు. ఈ సందర్భంగా దుర్గాప్రసాద్ మాట్లాడుతూ.. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కొత్తగూడెం నియోజకవర్గం నుంచి గతంలో శాసనసభ్యులుగా ఎన్నికయ్యారు ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ పొత్తులో భాగంగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కునంనేని సాంబశివరావు గారి అత్యధిక మెజారిటీతో విజయం సాధించినారు వారికి నా ప్రత్యేకమైన అభినందనలు తెలియజేస్తు న్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు రాయల నాగేశ్వర రావు, మైనార్టీ సెల్ అధ్యక్షులు సయ్యద్ ముజాహిద్ హుస్సేన్ గారు, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జెర్రీపోతుల అంజనీ, పాలేరు నియోజకవర్గ సేవదల్ అధ్యక్షులు బచ్చలకుర నాగరాజు, నెలకొండపల్లి యూత్ కాంగ్రెస్ నాయకులు యడవల్లి నాగరాజు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



# రాష్ట్రాన్ని సంక్షేమ రాజ్యంగా తీర్చిదిద్దే ప్రణాళికలు రావాలి

- రాష్ట్ర అభివృద్ధిలో ం ప్రణాళిక శాఖ కీలకం
- ధాంభీకాలకు పోకుండా వాస్తవాలకు దగ్గరగా గణాంకాలను రూపొందించాలి
- సమాజ మార్పులను శాస్త్రీయంగా అంచనా వేయాలి
- ప్రణాళిక శాఖ అధికారులతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సమీక్ష

హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్

ప్రభుత్వ ఆలోచన సరళికి అనుగుణంగా తెలంగాణ రాష్ట్రాన్ని అద్భుత సంక్షేమ రాజ్యాంగా తీర్చిదిద్దే ప్రణాళి



కలు మీ శాఖ నుంచే పుట్టుకు రావాలని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, ఉప ముఖ్యమంత్రి వర్యులు భట్టి విక్రమార్క మల్లు ప్రణాళిక శాఖ ఉన్నతాధికారులకు ఉద్బోధించారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు తో కలిసి ప్రణాళిక శాఖ మిగతా 2లో..



# శ్రీ వారి సన్నిధిలో డిప్యూటీ సీఎం కుటుంబం

3

# కాంగ్రెస్‌లో 30 కుటుంబాలు చేరిక..

2



## రాష్ట్రాన్ని సంక్షేమ రాజ్యంగా తీర్చిదిద్దే

# ప్రణాళికలు రావాలి

(మొదటిపేజీ తరువాయి..)

నిర్వహిస్తున్న కార్యక్రమాల గురించి ఆ శాఖ ఉన్నతాధికారులతో సమీక్షించారు. ప్రణాళిక శాఖ అధికారులు నిర్వహిస్తున్న విధులు, తయారు చేసే ప్రణాళికలు, సేకరించే గణాంకాల వివరాలను ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మంత్రి భట్టి విక్రమార్కకి వివరించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధిలో ప్రణాళిక శాఖ కీలకమన్నారు. ప్రణాళిక శాఖ రూపొందించే ప్రణాళికలు అభివృద్ధికి దిక్సూచి అవుతాయన్నారు. గణాంకాలను ఛాంభీకాలకు పోకుండా వాస్తవాలకు దగ్గరగా రూపొందించాలని సూచించారు. ప్రభుత్వ పథకాల అమలు ద్వారా సమాజంలో వస్తున్న మార్పులను శాస్త్రీయంగా అంచనా వేయాలన్నారు.

రాష్ట్ర ప్రభుత్వ పని తీరును అమలు చేసే సంక్షేమ పథకాల సరళిని లెక్కలు కట్టే ప్రణాళిక శాఖ నివేదికలు తయారీలో పారదర్శకంగా వ్యవహరించాలని అధికారులకు నిర్దేశం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల ద్వారా ప్రజల జీవన స్థితిగతుల్లో వస్తున్న మార్పులు, జీవన ప్రమాణాల పెరుగుదలకు సూచికలు నమోదు చేయడంలో ప్రణాళిక శాఖ కీలకపాత్ర వహిస్తుందని వివరించారు. ఈశాఖలో పనిచేసే అధికారులు అంకితభావంతో పనిచేసినప్పుడే ప్రభుత్వ లక్ష్యాలు నెరవేరుతాయన్నారు. జంట నగరాల్లో 2014 ముందు ఉన్న చెరువులు, నీటి కుంటలు ఎన్ని? ఇప్పుడు ఎన్ని ఉన్నాయి? ఎన్ని చెరువులు అన్యాక్రాంతమయ్యాయి? ప్రస్తుతం చెరువుల పరిస్థితి ఏంటి అన్నదానిపై ఐదు రోజుల్లో నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఎకనామిక్స్ అండ్ స్టాటిస్టిక్స్ డైరెక్టర్ జి దయానందం, తదితర అధికారులు ఉన్నారు.



### మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మలను కలిసిన

## మార్కెట్ కమిటీ ఉద్యోగులు

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

మార్కెటింగ్ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరావును ఉమ్మడి ఖమ్మం జిల్లా మార్కెట్ కమిటీ ఉద్యోగుల సంగం అధ్యక్ష , కార్యదర్శులు టి.కిరణ్ కుమార్, ఈ. నరేష్ కుమార్, ఉమ్మడి ఖమ్మం జిల్లా మార్కెటింగ్ అధికారి ఎం ఏ. అలీం, ఖమ్మం ఏఎంసీ ఉన్నత శ్రేణి కార్యదర్శి ఆర్. మల్లేష్, అర్. సంతోష్ కుమార్, డీడీఎం (నేలకొండపల్లి మార్కెట్ కమిటీ కార్యదర్శి), ఎస్ జీఎస్ ఖమ్మం, డీఈ కరుణాకర్ రెడ్డి, ఏఈ టి. సుబ్బారావు, డి. నిర్మల (బూర్గుమాపహాడ్ మార్కెట్ కమిటీ కార్యదర్శి ), ఎం. అరుణ కుమారి, పీ. వీరాంజనేయులు (మద్దులపల్లి మార్కెట్ కమిటీ కార్యదర్శి ), బీ. రామారావు, ఏఎంసీ, టీఎన్జీఓస్ సెంట్రల్ ఫోరమ్ ఈసీ మెంబర్ అర్. ప్రసాద్ (వైరా మార్కెట్ కమిటీ కార్యదర్శి), ఎండీ హిమాయత్ హుస్సేన్ (ఉమ్మడి ఖమ్మం జిల్లా మార్కెట్ కమిటీ ఉద్యోగుల సంఘం ట్రేజరర్ ) మరియు టీఎన్జీఓస్ ఖమ్మం ఈసీ బాలాజీ, తదితరులు మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది.





### మధిర పట్టణ అభివృద్ధికి

## పాటుపడండి

- మిరియాల వెంకటరమణ గుప్తా
- మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు

**మధిర, కెరటం న్యూస్**

మధిర నియోజకవర్గ శాసనసభ్యులు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆదేశాలతో మధిర పట్టణ కాంగ్రెస్ వారి ఆధ్వర్యంలో నేడు ఉదయం 10 గంటలకు మధిర పట్టణ అభివృద్ధి, ప్రణాళిక కార్యక్రమానికి మధిర పట్టణ పుర ప్రముఖులు, వివిధ రాజకీయ పార్టీకి చెందిన నాయకులు, ప్రజా ప్రతినిధులు, మేధావులు, మధిర అభివృద్ధిని ఆకాంక్షించే ప్రజలు భట్టి విక్రమార్క క్యాంపు కార్యాలయం నందు జరిగే సమావేశానికి హాజరై మీ అమూల్యమైన సలహాలు అందించాలని మధిర పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మిరియాల వెంకట రమణ గుప్తా కోరారు. మీ అమూల్యమైన సలహాలను పరిశీలించి దానికి అనుగుణంగా మధిర పట్టణ అభివృద్ధిలో మధిర మున్సిపాలిటీ ప్రజలు భాగస్వాములు అవుతారని కోరుతున్నామని గుప్తా ఆకాంక్షించారు.



## కాంగ్రెస్‌లో 30 కుటుంబాలు చేరిక

**ఖమ్మం రూరల్, కెరటం న్యూస్:**

ఖమ్మం రూరల్ మండలం కొండాపురం(సీతారామపురం)లో వివిధ పార్టీలకు చెందిన 30 కుటుంబాలు సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరాయి. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి వీరిని పార్టీలోకి ఆహ్వానించారు. నాగళ్ల శ్రీను ఆధ్వర్యంలో వీరంతా కాంగ్రెస్ లో చేరారు. తుంబూరు దయాకర్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో ఇప్పటికీ రెండింటిని అమలు చేసిందన్నారు. గత ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక స్థితిగతులను దిగజార్చినా ఇచ్చిన హామీలను నెరవేర్చాలనే సంకల్పంతో విశ్వసనీయతను చాటుకుంటున్నామన్నారు. ఖమ్మం రూరల్ మండలంలో కాంగ్రెస్ తిరుగులేని శక్తిగా ఎదిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కల్లెం వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# భక్తులకు అసౌకర్యం కలగకుండా ఏర్పాటు చేయాలి

- **అధికారులను ఆదేశించిన కలెక్టర్ ప్రియాంక అలా**



**కెరటం న్యూస్ డిసెంబర్ 12 దుమ్ముగూడెం :** ముక్కోటికి పర్ణశాలకు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా విస్తృత ఏర్పాటు చేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల అధికారులను ఆదేశించారు డిసెంబర్ 23 తేదీన ముక్కోటి ఏకాదశి పండుగ జరగనున్న నేపథ్యంలో పర్ణశాలలో జరుగుతున్న ఆ పండుగ ఏర్పాట్లను పరిశీలించేందుకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా మంగళవారం పర్ణశాలను సందర్శించారు. ఈ సందర్భంగా స్థాన ఘట్టాల రేవుని సందర్శించిన ఆమె స్వామివార్లను తెప్పోత్సవము నిర్వహించేందుకు నదిలోకి తీసుకువెళ్లే ప్రాంతం ఏదని అధికారులను అడిగి తెలుసుకున్నారు ఆ ప్రాంతాన్ని పరిశీలించిన ఆమె స్థాన ఘట్టాల వద్ద చేపట్టబోవు ఏర్పాట్లను అధికారులను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా ఆమె అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ భక్తులు స్థానమాచరించే సమయంలో నది లోతులోకి వెళ్లకుండా ఎటువంటి ప్రమాదం చోటు చేసుకోకుండా జాగ్రత్తలు వహించాలని నది తీరంలో మెస్ ఏర్పాటు చేయడంతో పాటు గజ ఈతగాలను ఏర్పాటు చేయాలని ప్రమాద హెచ్చరిక సూచికలను ఏర్పాటు చేయాలని అన్నారు రాత్రి సమయంలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా గ్రామపంచాయతీ వారు స్థాన ఘట్టాల రేవు వద్ద విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు భక్తులకు తాగునీటి ఏర్పాట్లను గురించి ప్రస్తావించిన ఆమె స్థానిక ప్రజలకు మిషన్ భగీరథ ద్వారా అందిస్తున్న త్రాగునీటిని భక్తులకు అందించాలని మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు భక్తులకు దుస్తులు మార్చుకునేందుకు గదులు ఏర్పాటు చేయాలని ముక్కోటి సందర్భంగా పర్ణసాలకు విచ్చేయు భక్తులకు మరుగుదొడ్లు సరిపడా ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు రెవెన్యూ పంచాయతీరాజ్ విద్యుత్ శాఖ నీటిపారుదల మిషన్ భగీరథ శాఖల అధికారులు డిసెంబర్ 22వ తేదీ స్వామివారి తెప్పోత్సవం సందర్భంగా 23వ తేదీ ఉత్తర ద్వార దర్శనం సందర్భంగా 24 గంటలు మూడు షిఫ్టులుగా ఏర్పడి విధులు నిర్వహించాలని అధికారులకు సూచించారు ఇటువంటి ఇబ్బందులు తలెత్తిన అప్పటికప్పుడు పరిష్కరించే విధంగా అధికారులు అందుబాటులో ఉండాలని అన్నారు ముక్కోటి ఏకాదశి పండుగ సందర్భంగా ఎటువంటి విద్యుత్ అంతరాయం జరగకుండా చర్యలు చేపట్టాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు అనంతరం స్థాన ఘట్టాల నుండి గుడి వరకు నడుస్తూ వెళుతున్న సందర్భంగా రోడ్డుకి ఇరువైపులా చిరు వ్యాపారుల దుకాణాలు ఉండడం గమనించిన ఆమె రోడ్డు చిరు వ్యాపారాల దుకాణాలతో బాగా ఇరుకుగా మారిందని పండగ సందర్భంగా రెండు రోజులు చిరు వ్యాపారుల దుకాణాలను ఈ ప్రాంతం నుండి ఇతర ప్రాంతాలకు తరలించాలని అధికారులను ఆదేశించారు ఆలయ ప్రవేశ ద్వారా వద్ద ఆలయ అధికారులు పురోహితులు ఆలయ మర్యాదలతో ఆమెకు స్వాగతం పలికారు అనంతరం పర్ణశాల కుటీర ప్రాంతాన్ని సందర్శించిన ఆమె రామాయణ చరిత్రకు ఆధారాలుగా నిలిచిన విగ్రహాలను తిలకించిన ఆమె చరిత్రను అడిగి తెలుసుకున్నారు అనంతరం సీతారాములను దర్శించుకుని పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఉత్తర ద్వార దర్శనం నిర్వహించు ప్రాంతాన్ని సందర్శించిన కలెక్టర్ ఆ ప్రాంతమంతా చెత్తాచెదారంతో నిండి ఉండడంతో ఆ ప్రాంతాన్ని వెంటనే శుభ్రం చేయించాలని ఎంపీడీవో ముత్యాలరావుని ఆదేశించారు అనంతరం ఆమె మాట్లాడుతూ ముక్కోటి ఏకాదశి పండుగకి భక్తులు అధికంగా వచ్చే అవకాశం ఉన్నదని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం కల్పించినందువల్ల మహిళలు అధికంగా తరలివచ్చే అవకాశం ఉన్నదని అధికారులు దీనికి తగ్గ ఏర్పాట్లు చేపట్టాలని భక్తులను ఎటువంటి అసౌకర్యానికి గురికాకుండా చూడాలని అన్నారు కలెక్టర్ పర్యటన సందర్భంగా దుమ్ముగూడెం ఎంపీపీ రేసు లక్ష్మి జడ్పిటిసి తెల్లం సీతమ్మ ఎంపీటీసీ తెల్లం భీమరాజు ఉపసర్పంచ్ వాగే ఖాదర్ బాబు భద్రాచలం ఆర్డీవో మంగీలాల్ డిపిఓ లక్ష్మి రమాకాంత్ ఇరిగేషన్ ఈ రాంప్రసాద్ డి ఈ మధుసూదన్ ఎంఆర్ఓ చంద్రశేఖర్ ఎంపీడీవో ముత్యాలరావు సర్కిల్ ఇన్స్పెక్టర్ డి రమేష్ రెడ్డి పర్ణశాల టెంపుల్ ఏఈ భవాని రామకృష్ణ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఏపీఓ సుకన్య గ్రామపంచాయతీ కార్యదర్శి ప్రసాద్ రెడ్డి పలు ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు

# ప్రజలు చరిత్రాత్మకమైన తీర్పు ఇచ్చారు: డిప్యూటీ సీఎం భట్టి



**మధిర, కెరటం న్యూస్:** శ్రీవారి ఆశీస్సులు నిత్యం తెలుగు రాష్ట్రాలపై ఉండాలని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్కమార్క తెలిపారు. మంగళవారంతిరుమల శ్రీవారిని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క దంపతులు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. తెలంగాణ ప్రజలు చరిత్రాత్మకమైన తీర్పు ఇచ్చారని ప్రశంసించారు. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీల హామీ నెరవేరుస్తామన్నారు. దేశంలో ఎవరూ ఉచిత కరెంట్ ఆలోచన చేయని రోజుల్లోనే వైఎస్ ఆర్ అమలు చేశారన్నారు. ఉచిత కరెంట్ కాంగ్రెస్ పెటెంట్ అని గొప్పగా చెప్పారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజా పరిపాలన అందిస్తామని హామీ ఇచ్చారు.

# జిలుగుమాడులో ఉచిత మెడికల్ క్యాంప్

- **తుఫాన్ తో నష్టపోయినద రైతులను ఆదుకోవాలి**
- **సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవిబాబు**




**బోనకల్ కెరటం న్యూస్ ప్రతినిధి:** మిచెన్ తుఫానుతో మండలంలో మిర్చి, పత్తి, వరి రైతులు నష్టపోయారని తక్షణమే అధికారులు క్షేత్రస్థా యిలో పంటల నష్టతీవ్రతను అంచనా వేసి నష్టపరి హారం కోసం ప్రభుత్వానికి సిఫార్సు చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవిబాబు జిల్లా వ్యవసాయ అధికారులను డిమాండ్ చేశారు. మండలం లోని బ్రాహ్మణ పల్లి గ్రామంలోని రైతులను సిపిఐ, రైతు సంఘం నాయకులు పరామర్శించి పంటలను మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణలో కొత్తగా ఏర్పడ కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే తుఫాన్ బాధిత ప్రాంతాలలోని నష్టపోయిన రైతులకు ధైర్యం కల్పించే దిశగా నష్టపరిహార చర్యలు చేపట్టి, రైతులను ఆదుకో వాలని కోరారు. బ్రాహ్మణపల్లి గ్రామాన్ని ఇంతవరకు వ్యవసాయ అధికారులు సందర్శించకపోవడం బాధక రమన్నారు. మధిర ఏడి కొంగర వెంకటేశ్వరరావును రైతుల సమక్షంలో చరవాణి ద్వారా మాట్లాడారు. తక్షణమే అధికారులను పంటలను పరిశీలించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమం లో సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా సమితి సభ్యులు పారుపల్లి నరసింహరావు, రైతు నాయకులు వూట్ల కొండలరావు, చెరుకూరి వెంకటేశ్వరరావు, ఏలూరి రమేష్, మడుపల్లి వెంకటేశ్వర్లు, చావా నరసయ్య, చావా వీరభద్రం, వంగాల నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



**మధిర, కెరటం న్యూస్:** ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మాటూరు పేట పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ పృధ్వి తెలిపారు. మంగళవారం మాటూరు పేట పిహెచ్సి నందు మధిర పరిధిలోని ఆశా కార్యకర్తలు వైద్య సిబ్బందికి జరిగిన సమావేశంలో వైద్యాధికారి మాట్లాడుతూ గ్రామాల్లో ప్రతి గృహాన్ని సందర్శించి డ్రై డే ఫ్రైడే మీద కుటుంబాలకు అవగాహన కల్పించి, మురికి నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని, తద్వారా దోమల నిర్మూలన జరుగుతుందని అప్పుడు డెంగ్యూ, వైరల్ ఫీవర్స్ రాకుండా కాపాడుకోవచ్చునని తెలిపారు. ఎవరైనా జ్వరంతో బాధపడుతుంటే గుర్తించి మొదట పారాసెటమాల్ మాత్రలతో తగ్గకపోతే పిహెచ్సికి తీసుకురావాలని సూచించారు.గ్రామాల్లో 30 సంవత్సరాల దాటిన వారందరిని గుర్తించి, బిపి షుగర్ పరీక్షలు నెలనెలా చేయాలని, స్కూలు పిల్లలను సందర్శించి జలుబు, దగ్గు, గొంతు నొప్పి, గవద బిళ్ళలు, జ్వరాలపై పిల్లల కు అవగాహన కల్పించాలని, గర్భిణీ స్త్రీలు సురక్షిత కాన్పు ప్రభుత్వ హాస్పిటల్లో అయ్యేటట్ల ఆరోగ్య అవగాహన కల్పించాలని వివరించారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## కూనంనేని సన్మానించిన బత్తినేని దంపతులు



**బోనకల్ కెరటం న్యూస్ ప్రతినిధి:** మండలంలోని నారాయణపురం పిఎసిఎస్ చైర్మన్, బత్తినేని ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బత్తినేని నాగప్రసాద్ రావు, బత్తినేని నీరజ దంపతులు సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావును ఖమ్మంలోని ఎంబి గార్డెన్ నందు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి పూల మాలలు, శాలువాలతో సన్మానించారు. తెలంగాణ శాసనసభలో కమ్యూనిస్టుల గొంతుకగా కూనంనేని సాంబశివరావు గళం విప్పుతారని బత్తినేని దంపతులు కొనియాడారు. ఈ సన్మాన కార్యక్రమంలో వారితో పాటు బత్తినేని ఛారిటబుల్ ట్రస్ట్ సభ్యులు తూము రోషన్ కుమార్, ఎన్ఆర్ఐ పేరేంట్స్ అసోసియేషన్ ఛైర్మన్ మేదరమేట్ల స్వరూపరాణి, ఎం రవి, ఎం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## 108 వాహనము తనిఖీ చేసిన అధికారులు



**బోనకల్ కెరటం న్యూస్ ప్రతినిధి:** మండల కేంద్రంలో 108 వాహనమును హైదరాబాదు నుండి వచ్చిన ఆడిటర్ కిషోర్, జిల్లా ప్రోగ్రామింగ్ ఆఫీసర్ భూమ నాగేందర్, జిల్లా ఈఎంఈ ప్రణయ్ , భద్రాచలం ఈఎంఈ సాయికుమార్ మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ముందుగా 108 సిబ్బంది పనితీరును ప్రశంసించారు. సిబ్బందికి తగు సూచనలు సలహాలు ఇచ్చారు. అదేవిధంగా సిబ్బంది ఈఎంటి నంద్రు మనోహర్, పైలట్ మద్రి వంశీని అభినందించారు.



## కాంగ్రెస్‌లో 30 కుటుంబాలు చేరిక

**ఖమ్మం రూరల్, కెరటం న్యూస్**

ఖమ్మం రూరల్ మండలం కొండాపురం(సీతారామపురం)లో వివిధ పార్టీలకు చెందిన 30 కుటుంబాలు సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరాయి. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి వీరిని పార్టీలోకి ఆహ్వానించారు. నాగళ్ల శ్రీను ఆధ్వర్యంలో వీరంతా కాంగ్రెస్ లో చేరారు. తుంబూరు దయాకర్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో ఇప్పటికీ రెండింటిని అమలు చేసిందన్నారు. గత ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక స్థితిగతులను దిగజార్చినా ఇచ్చిన హామీలను నెరవేర్చాలనే సంకల్పంతో విశ్వసనీయతను చాటుకుంటున్నామన్నారు. ఖమ్మం రూరల్ మండలంలో కాంగ్రెస్ తిరుగులేని శక్తిగా ఎదిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కల్లెం వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ వారి సన్నిధిలో డిప్యూటీ సీఎం కుటుంబం

**తిరుపతి, కెరటం న్యూస్ ప్రతినిధి**

తిరుమల శ్రీవారిని మంగళవారం ఉదయం తెలంగాణ రాష్ట్ర నూతన ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క దర్శించుకున్నారు.. స్వామివారి నైవేద్య విరామ సమయంలో కుటుంబసభ్యులతో కలిసి స్వామివారి సేవలో పాల్గొన్న వారికి టీటీడీ అధికారులు స్వామివారి దర్శన ఏర్పాట్లు చేశారు.. దర్శన అనంతరం హుండీలో కానుకలు సమర్పించి మ్రొక్కులు చెల్లించారు, ఈ సందర్భంగా ఆలయ రంగనాయకుల మండపంలో భట్టి విక్రమార్క కుటుంబానికి పండితులు వేదాశీర్వచనం అందజేయగా, టీటీడీ ఈఓ ధర్మారెడ్డి శేషవస్త్రం తో సత్కరించి శ్రీవారి తీర్థప్రసాదాలను, 2024 టీటీడీ డైరీ, క్యాలండర్ ను అందజేశారు.. అనంతరం ఆలయం వెలుపల భట్టి మీడియాతో మాట్లాడుతూ శ్రీవారి ఆశీస్సులు ఎల్లవేళలా రెండు తెలుగు రాష్ట్రాలపై ఉండాలని , రాష్ట్ర ప్రజలు చారిత్రాత్మకమైన అధ్భుతమైన తీర్పును ఇచ్చారని ,తాను నిర్వర్తించే ఆర్థిక శాఖలో ఆర్థిక వనరులు అభివృద్ధి చెందేలా కృషి చేస్తానని, పార్టీ పరంగా ఆరు గ్యారింటిలను నేరవేస్తామని భట్టి మీడియాతో అన్నారు.౦

## సమ్మె చేస్తున్న దుమ్ముగూడెం మండల తపాలా ఉద్యోగులు

**కెరటం న్యూస్ డిసెంబర్ 12 దుమ్ముగూడెం :**



కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ దుమ్ముగూడెం మండల తపాలా ఉద్యోగులు మంగళవారం నుండి తమ విధులు నిలిపివేసి నిరవధిక సమ్మె చేస్తున్నారు దీంతో మండలంలో తపాల సేవలు పూర్తిగా నిలిచిపోయాయి తపాలా జేఏసీ పిలుపులో భాగంగా దేశవ్యాప్తంగా సమ్మెలో భాగంగా 3 మండల తపాలా శాఖ ఉద్యోగులు సమ్మె బాట పట్టారు సమ్మెలో భాగంగా దుమ్ముగూడెం సబ్ పోస్ట్ ఆఫీస్ వద్ద తమ విధులు నిలిపివేసి తమ డిమాండ్లు పరిష్కారం చేయాలని నినాదాలు చేశారు ఏఐజిడిఎస్ యు, ఎన్ యు జి డి ఎస్ సిహెచ్ విద్యాసాగర్ ఎస్ వి కోటరెడ్డి నాయకత్వంలో తపాల శాఖలు అన్ని విభాగాలలో పనిచేస్తున్న తపాల ఉద్యోగులు 100% నిరవధిక సమ్మెలో పాల్గొనడంతో సమ్మె విజయవంతం అయినట్లు వారు తెలిపారు కేంద్ర ప్రభుత్వం సెండ్ చేస్తున్న తపాలా ఉద్యోగులను వెంటనే చర్చలకు పిలిచి వారి డిమాండ్లను పరిష్కారం చేసి సమ్మెను విరమింప చేయాలని ఈ సందర్భంగా వారు విజ్ఞప్తి చేశారు

# తుఫాన్‌తో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

- **సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవిబాబు**



**మధిర, కెరటం న్యూస్ :**

మిచౌంగ్ తుఫాన్ తో బోనకల్ మండలంలో మిర్చి,పత్తి,వరి రైతులు నష్టపోయారని తక్షణమే అధికారులు క్షేత్రస్థాయిలో పంటల నష్టతీవ్రతను అంచనా వేసి నష్టపరిహారం కోసం ప్రభుత్వానికి సిఫార్సు చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవిబాబు జిల్లా వ్యవసాయ అధికారులను డిమాండ్ చేశారు. మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలోని రైతులను సిపిఐ, రైతు సంఘం నాయకులు పరామర్శించి పంటలను మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణలో కొత్తగా ఏర్పడ కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే తుఫాన్ బాధిత ప్రాంతాలలోని నష్టపోయిన రైతులకు ధైర్యం కల్పించే దిశగా నష్టపరిహార చర్యలు చేపట్టి, రైతులను ఆదుకోవాలని కోరారు. బ్రాహ్మణపల్లి గ్రామాన్ని ఇంతవరకు వ్యవసాయ అధికారులు సందర్శించకపోవడం బాధకరమన్నారు.మధిర ఏడి కొంగర వెంకటేశ్వరరావును రైతుల సమక్షంలో చరవాణి ద్వారా బెజవాడ రవి మాట్లాడారు.తక్షణమే అధికారులను పంటలను పరిశీలించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు,తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా సమితి సభ్యులు పారుపల్లి నరసింహారావు, రైతు నాయకులు వూట్ల కొండలరావు, చెరుకూరి వెంకటేశ్వరరావు,ఏలూరి రమేష్,మడుపల్లి వెంకటేశ్వర్లు, చావా నరసయ్య, చావా వీరభద్రం, వంగాల నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## ఏజెన్సీలో ఆదివాసీలకు కనుమరుగవుతున్న విద్య ఉద్యోగ ఉపాధి అవకాశాలు

- **ఆదివాసి సంక్షేమ పరిషత్ డివిజన్ అధ్యక్షులు సోంది మల్లు దొర**



**కెరటం న్యూస్ డిసెంబర్ 12 దుమ్ముగూడెం :**

ఐదవ షెడ్యూల్ ప్రాంతాన్ని ప్రభుత్వం పాలకులు పూర్తిగా వెనక్కి నెట్టేయడంతో ఆదివాసీలకు విద్యా ఉద్యోగం ఉపాధి అవకాశాలు కనుమరుగవుతున్నాయని ఆదివాసీ సంక్షేమ పరిషత్తు డివిజన్ అధ్యక్షులు ఆవేదన వ్యక్తం చేశారు. భద్రాచలం ఐ టి డి ఏ ముందు గోండ్వానాసంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న రిలే దీక్షల శిబిరాన్ని మంగళవారం సోంది మల్లు దొర సందర్శించి ఉత్తమ మద్దతును తెలియజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏళ్ల తరబడి ఏ పార్టీలు అధికారంలో ఉన్నా ఆదివాసులకు ఆదివాసి చట్టాలకు ద్రోహం తలపెడుతూనే ఉన్నాయని ఇలాంటి ప్రభుత్వాలకు ఆదివాసులు ఓట్లేసి ఇబ్బంది పడుతున్నారని అన్నారు దుమ్మగూడెం మండలంలో గత 30 సంవత్సరాల నుండి కమ్యూనిస్టులు పరిపాలించి భద్రాచలం ఏజెన్సీ కమ్యూనిస్టుల ఉద్యమాల గడ్డని చెప్పుకునే నాయకులు తునికి చెరువు నుండి రామచంద్రన్ పేట చెరువుపల్లి మారాయిగూడెం భీమవరం లచ్చిగూడెం ఆర్లగూడెం లక్ష్మీనగరం మీదుగా ఆ రూటులో శాశ్వత బస్సు సౌకర్యం కల్పించడంలో విఫలం చెందరని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరుణంలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించినప్పటికీ ఆర్టీసీ బస్సు తిరగనప్పుడు ఈ ప్రాంత ఆదివాసీలకు ఎలా ప్రయోజనం జరుగుతుందని ప్రశ్నించారు ఆదివాసీల అమాయకత్వాన్ని ఆసలుగా చేసుకొని లబ్ధి పొందుతున్నారే తప్ప ఆదివాసీలను అభివృద్ధి పరచడానికి ఏ ప్రభుత్వము , ఏ రాజకీయ పార్టీ నాయకులు గాని చొరవ చూపటం లేదని విమర్శించారు ఈ కార్యక్రమంలో జీవి. ఎస్.పి రాష్ట్ర కన్వీఇర్నా ప్రకాష్ ఏ ఎస్‌పి భద్రాచలం కమిటీ సభ్యులు రేసు ఆదినారాయణమూర్తి రేసు రాంబాబు వర్స సరేశ్వర రావు ఎస్ రమేష్ కాకా సురేష్ తుర్సం విజయ బట్టు జ్యోతిసోడివెంకటేశ్వరరావు పి ప్రసాద్ సోందే గోపి మడివి రమేష్ ఈశాల కోటేశ్వరరావు లు పాల్గొన్నారు

## దుమ్ముగూడెం ముత్యాలమ్మ అమ్మ వాళ్ళను దర్శించుకున్న పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



**కెరటం న్యూస్ డిసెంబర్ 12 దుమ్ముగూడెం :**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం గ్రామంలో వేంచేసిన గ్రామ దేవత శ్రీ ముత్యాలమ్మ అమ్మవారిని పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సతి సమేతంగా మంగళవారం దర్శించుకున్నారు ఈ సందర్భంగా ఆలయ పూజారులు ఆలయ కమిటీ వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి అనుగ్రహంతో తినపాక ఎమ్మెల్యేగా విజయం సాధించానని అమ్మవారి ఆశీస్సులు ఎప్పుడూ తమ కుటుంబం పై ఉంటాయని అన్నారు పినపాక ఎమ్మెల్యేగా విజయం సాధించిన తాను అమ్మవారిని దర్శించుకుని మొక్కు చెల్లించుకున్నట్లు తెలిపారు నూతనంగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వమని వర్గాల ప్రజల అభివృద్ధి కోసం ఈ ప్రభుత్వం అహర్నిశలు పనిచేస్తుందని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లంకా శ్రీనివాసరావు యూత్ కాంగ్రెస్ భద్రాచలం నియోజకవర్గం ఉపాధ్యక్షులు శివకుమార్ ఆలయ కమిటీ అధ్యక్షులు చుక్క గణేష్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు సంపత్ , రాము , సందీప్ శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## తుఫాన్ వల్ల తడిసిన అన్ని రకాల పంటలను ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

- **సిపిఐ ఎంఎల్ ప్రజాపందా డిమాండ్**

**కెరటం న్యూస్ డిసెంబర్ 12 దుమ్ముగూడెం :**

తుఫాన్ కారణంగా దుమ్ముగూడెం మండలంలో పంటలు నష్టపోయిన రైతులకు తక్షణ సాయం అందించాలని తడిసిన అన్ని రకాల పంటలను ఎం ఎస్ పి రేట్ కి ప్రభుత్వమే కొనుగోలు చేయాలని సిపిఐ ఎంఎల్ ప్రజాపందా పార్టీ డిమాండ్ డిమాండ్ చేసింది ఈ మేరకు ఆ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం దుమ్ముగూడెం తాసిల్దార్ కార్యాలయంలో అధికారులకు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఆ పార్టీ దుమ్ముగూడెం మండల కమిటీ ఆధ్వర్యంలో అందజేశారు ఈ సందర్భంగా ప్రగతిశీల రైతు సంఘం డివిజన్ అధ్యక్షులు సున్నం వీరభద్రం మాట్లాడుతూ తుఫాను కారణంగా తడిసిపోయిన పంటలను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని తడిసిన అన్ని రకాల పంటలను మద్దతు ధరకే కొనుగోలు చేయాలని నష్టపోయిన రైతులకు మిర్చికి లక్ష వరి పంటకు 50,000 పత్తి పంటకు 50,000 ఇతర పంటలకు కూడా 50,000 చొప్పున ఇవ్వాలని అన్నారు మండలంలో ధరణి కారణంగా జరిగిన అవకతవకలను తాతలు ముత్తాతలు నాటి భూములను అక్రమంగా ఒకరి భూమిని మరొకరికి మార్పు చేశారని ఇలాంటి అవకతవకలను సరి చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి సాయన్న మండల నాయకులు కొరస రామ శెట్టి మండల నాయకులు ముదిరాజు పాల్గొన్నారు